# 202 B

Total No. of Questions—16

Total No. of Printed Pages—4 Regd. No.

## Part II

# TELUGU, Paper - II

## (Second Language)

*Time : 3 Hours]* *[Max. Marks : 100*

సూచన: (1) ప్రశ్న పత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయండి.

(2) ఒక మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రిందనే వరుసక్రమంలో రాయాలి.

**I.** ఈ క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి. 1×8=8

(1) తడవీ లోరి పుళిందరాజ! చను మధ్యాహ్నంబు డాయంగన
యెయ్యెడు నీవేళ శివార్చనంబునకు మా కేకాంతమై యుండఁగాఁ
బడునీవుంగడు డస్సినాఁడ వటవీ పంక్తి ప్రచారంబులన్,
విడు కోపం బిదె శాంతి గైకొనుము వాగ్వివాదమింటేటికిన్.

(2) గ్రామ కుటీరకోటులను కాపురముండెడు కర్షకాళికిన్
సేమముఁగోరి వెంటనెనశింపగఁ జేయు నిరక్షరాన్యలున్
శ్రామిక శ్రేయసాస్పద విచారణ భావము రెక్కొనం భావ
ద్గ్రామయునందు నిల్పు వలె ధార్మిక లైబ్రరి, పాఠశాలయున్.

**II.** ఈ క్రింది వానిలో ఒకప్రశ్నకు **20** పంక్తులలో సమాధానం రాయండి. 1×6=6

(*a*) నగరంలో కురిసే వాన ప్రజలను ఎలా ఇబ్బందులపాలు చేస్తుంది?

(*b*) సత్యభామ అలకను శ్రీకృష్ణుడు ఏ విధంగా తొలగించాడు?

**III.** ఈ క్రింది వానిలో ఒకప్రశ్నకు **20** పంక్తులలో సమాధానం రాయండి. 1×6=6

(*a*) యజమాని తనను నిర్లక్ష్యం చేస్తున్న వైనాన్ని, పూర్వ వైభావాన్ని ఎద్దు ఏ విధంగా వివరించింది.

(*b*) గోలకొండ పట్టణంలో వర్తక వాణిజ్య విశేషాలు తెల్పండి.

**IV.** ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు **15** పంక్తులలో సమాధానం రాయండి. 2×4=8

(*a*) పాత ఆఫీసరు పాత్రను విశ్లేషించండి.

(b) రైతు ఆర్థిక పరిస్థితులను పేర్కొనండి.

(c) కనువిప్పు నాటిక సారాంశం ఏమిటి?

(d) పై వంట నాటిక నామ సార్థక్యమెట్టిది?

**V.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2×3=6

(a) చేటు మూడును జాతికి శిష్టులార.

(b) మిల మిలా మెరుస్తాయి మేఘాలు.

(c) నీకు నీయరాదు నిక్కువంబు.

(d) కుల ధ్వంసనంబు నీ కర్మమే

**VI.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2×3=6

(a) వేరీగుడ్ నిజాయితీ అంటే అట్లా ఉండాలి.

(b) ఏడ్నీళ్ళకు చన్నీళ్ళు ఆసరన్నట్టు.

(c) పరవూ పోతుంది పరపతి పోతుంది.

(d) చిలుకా గోరింకలా హాయిగా ఉండవచ్చు.

**VII.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సంక్షిప్తంగా సమాధానాలు రాయండి. 2×2=4

(a) బాల జీతగాని వేషధారణ తెల్పండి.

(b) స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారెవరు?

(c) అర్జునుని భాణందెబ్బకు నేలకూలిన వరాహ వర్ణన.

(d) నిగమశర్మ స్వభావ మెట్టిది?

**VIII.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సంక్షిప్తంగా సమాధానాలు రాయండి. 2×2=4

(a) చార్లీచాప్లిన్ నటనా రంగంలోకి ఎలా ప్రవేశించాడు?

(b) కుటుంబాలలో స్త్రీలపై అణచివేత ఎలా ఉండేది?

(c) 'ఉడుంపట్టు' పదబంధాన్ని వర్ణించండి.

(d) లేపాక్షి శిల్ప సౌందర్యాన్ని తెలపండి.

**IX.** ఈ క్రింది ప్రశ్నలన్నింటికి **ఒక పదం/ఏక వాక్యంలో** సమాధానాలు రాయండి.

6×1=6

(a) సుద్దాల హనుమంతు నివాస స్థలం ఏది?

(b) గొలుసులో బలమైనది ఏమిటి?

(c) నిగమ శర్మ తండ్రి పేరు ఏమిటి?

(*d*) అర్జునుడు ఏ పర్వతంపై తపస్సు చేసినాడు?

(*e*) తెలంగాణా కావ్యం రాసింది ఎవరు?

(*f*) ఇంద్రుని ఆయుధం పేరు ఏమిటి?

**X.** ఈ క్రింది ప్రశ్నలన్నింటికి **ఒకపదం/వాక్యంలో** సమాదానాలు రాయండి. 6×1=6

(1) సోదం రామ్మోహన్ ఏ వృత్తిలో ఎక్కువ కాలం కొనసాగారు?

(2) బ్రహ్మదేవునికి మొదట ఎన్ని తలలు ఉండేవి?

(3) 'వడిబియ్యం' ఆచారం దేనికి ప్రతీక?

(4) ఒక హోను విలువ ఎంత?

(5) గోపీచంద్ రచించిన రెండు నవలల పేర్లు తెలపండి.

(6) విశ్వం పూర్తి పేరు ఏమిటి?

**XI.** ఈ క్రింది వానిలో ఒకదానికి **లక్షణాలు తెలిపి, ఉదాహరణతో** సమన్వయించండి. 1×6=6

(1) చంపకమాల.

(2) మత్తేభం.

**XII.** ఈ క్రింది ప్రశ్నలన్నింటికి **ఒకపదం/వాక్యంలో** సమాధానాలు రాయండి. 6×1=6

(1) పద్యపాదంలోని మొదటి అక్షరాన్ని ఏమి అంటారు?

(2) శార్దూలంలో గణాలు ఏవి?

(3) కంద పద్యంలో ఉపయోగించవలసిన గణాలు ఏవి?

(4) ఉత్పలమాలలో ఎన్నోవ అక్షరం యతిస్థానం?

(5) సీసపద్యంలో ఏఏ అక్షరాల మధ్య యతిమైత్రి చెల్లుతుంది?

(6) ప్రాస అనగా నేమి?

**XIII.** ఈ క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు/నిర్వచనం తెలిపి ఉదాహరణాలతో సమన్వయించండి. 1×6=6

(1) లాటానుప్రాస

(2) అతిశయోక్తి

**XIV.** ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్క వాక్యం/పదంలో సమాధానాలు రాయండి. 6×1=6

(1) అలంకారములు ఎన్ని రకాలు?

(2) ఉపమాన, ఉపమేయాల మధ్య భేదం లేదు అని చెప్పే అలంకారం ఏది?

(3) ఓ కృష్ణా నీకీర్తి హంసవలె ఆకాశగంగలో మునుగుతున్నది అను వాక్యంలో అలంకారము ఏది?

(4) ఉపమానం అనగా ఏమిటి?

(5) వృత్త్యాను ప్రాసకు ఒక ఉదాహరణిమ్ము.

(6) అర్థాలంకారాలు అనగా ఏమిటి?

**XV.** బోనాఫైడ్ సర్టిఫికెట్ కొరకు విజ్ఞప్తి చేయడానికి వెళ్ళినపుడు ప్రిన్సిపాల్‌తో సంభాషణను క్రింది పదాలను ఆధారంగా చేసుకొని రాయండి. 1×6=6

(ఎన్.సి.సి లో ప్రవేశం-కవాతు-ఆత్మ విశ్వాసం-ధన్యవాదాలు)

**XVI.** (అ) క్రింది ప్రశ్నలకు **ఒక వాక్యం/పదంలో సమాధానాలు రాయండి.** 5×1=5

(1) హరిచ్చంద్రుడు అనేమాట సరైన రూపం ఏమిటి?

(2) 'జ్ఞానం'ను గ్యానంగా పలకడంలో ఉచ్చారణ దోషం ఏమిటి?

(3) భావా దోషానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

(4) పిల్లలు అల్లరిచేసినాడు వాక్యాన్ని సరిచేసి రాయండి.

(5) విద్యార్థి వదం సరైన రూపం రాయండి.

(ఆ) క్రింది ప్రశ్నలకు **ఒక వాక్యం/పదంలో సమాధానాలు** రాయండి. 5×1=5

(1) అవ్యయానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

(2) నామవాచకాల గుణాన్ని తెలియజేసే వాటిని ఏమంటారు?

(3) వీడు అబద్దాల పుట్ట వాక్యంలో వీడు అన్నది ఏ భాషాభాగం?

(4) రాణి మంచి తెలివి గల పిల్ల వాక్యంలో విశేషణం ఏమిటి?

(5) శ్రీను గ్రంథాలయానికి వెళ్ళాడు వాక్యంలో క్రియ ఏది?